
ఆంధ్రజ్యోతి



ANDHRAJYOTHY
జగిత్యాల
జిల్లా వార్తలు
5★★
శుక్రవారం 12 ఏప్రిల్ 2024

జ్యోతిబా పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి 8లో..

కొనుగోలు కేంద్రాలలో తూకం ప్రారంభించాలి 8లో..

లక్ష్యానికి మించి ఆదాయం



లక్ష్యం రూ. 25.94 కోట్లు..
సాధించింది రూ. 29.70 కోట్లు

మెజార్టీ మార్కెట్ కమిటీల్లో వంద శాతానికి మించి ఆదాయం

జగిత్యాల, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని పలు వ్యవసాయ మార్కెట్ యార్డులు లక్ష్యానికి మించి ఆదాయం సాధించాయి. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను మార్కెట్ యార్డుల వారిగా ఉన్నతాధికారులు నిర్ధేశించిన టార్గెట్లకు మించి ఆదాయం రాబట్టారు. జిల్లాలో గల మార్కెట్ కమిటీల్లో మెజార్టీ కమిటీలు ఆదాయ లక్ష్యాన్ని అధిగమించాయి. పంట ఉత్పత్తుల కొనుగోళ్ల నుంచి ఒక శాతం సెస్ వసూళ్ల ద్వారా కమిటీలకు ప్రధానంగా ఆదాయం సమకూరుతుంది. జిల్లాలో పదమూడు మార్కెట్ కమిటీల ద్వారా రూ. 25.94 కోట్లు ఆదాయం సాధించడం లక్ష్యం కాగా రూ. 29.70 కోట్లు ఆదాయాన్ని సాధించారు.

జిల్లాలో ఏఎంసీల పరిస్థితి...

జిల్లాలోని పలు ప్రాంతాల్లో 13 వ్యవసాయ మార్కెట్ కమిటీలు, ఒకటి ఉప మార్కెట్ కమిటీలున్నాయి. జగిత్యాల, మెట్‌పల్లి, కోరుట్ల, గొల్లపల్లి, ధర్మపురి, మల్యాల, కథలాపూర్, మేడిపల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, పెగడపల్లి, వెల్గటూరు, రాయికల్‌లో వ్యవసాయ మార్కెట్ కమిటీలు పని చేస్తున్నాయి. వీటితో పాటు జిల్లాలో వెల్గటూరు మండలం చెప్యాల్‌లో ఉప మార్కెట్ కమిటీ పనిచేస్తోంది. వ్యవసాయ మార్కెట్ కమిటీలందు రైతులకు, వర్తకులకు కావాల్సిన సౌకర్యములు కల్పించి సేవలు అందిస్తున్నందుకు గానూ ప్రకటిత వ్యవసాయ ఉత్పత్తులపై ఒక శాతం మార్కెట్ ఫీజును కొనుగోలు దారుల నుంచి వసూలు చేస్తున్నారు.

జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ యార్డులలో 29,550 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల 23 గోదాములు ఏర్పాటు చేశా రు. నాబార్డు కింద జిల్లాలోని పలు ప్రాంతాల్లో 52,500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల 14 అదునాత గోదాములు నిర్మించి రైతులకు సేవలు అందిస్తున్నారు. జగిత్యాల, మెట్‌పల్లి, గొల్లపల్లి మార్కెట్ యార్డులలో జాతీయ వ్యవసాయ మార్కెట్ (ఈ-నామ్) విధానాన్ని అ మలు చేస్తు న్నారు. జిల్లాలో 2019-20లో రూ. 11.66 కోట్లు, 2020-21లో రూ. 29.91 కోట్లు, 2021-22 లో రూ. 18.05 కోట్లు, 2022-23లో రూ. 26.22 కోట్లు, 2023-24లో రూ. 29.70 కోట్ల ఆదాయాన్ని మార్కెటింగ్ శాఖ సమకూర్చుకుంది.

ఆదాయం సమకూరుతుందిలా...

మార్కెట్ యార్డులకు రైతులు తీసుకొని వచ్చిన పంట ఉత్పత్తులను వ్యాపారులు కొనుగోలు చేస్తారు. వ్యాపారుల చేపట్టే లావాదేవీల ఆదారంగా మార్కెట్ యార్డుకు సెస్ చెల్లిస్తారు. మార్కెట్ ఫీజు చెల్లింపు ప్రధాన ఆదాయ వనరుగా ఉంటోంది. దీంతో పాటు పంట ఉత్పత్తులను కొనుగోలు చేసే రైస్ మిల్లులు, ఆయిల్ మిల్లులు, జిన్నింగ్ మిల్లులు, ఇతర ఏజన్సీలు సైతం సెస్ చెల్లించాల్సి ఉంటుంది. పంట ఉత్పత్తులను ఇతర ప్రాంతాలకు తరలించేటప్పుడు చెక్ పోస్టుల వద్ద సంబంధిత యార్డులకు సెస్ చెల్లించాలి. ప్రభుత్వం తరపున ఎఫ్‌సీఐ, సీసీఐ, ఐకేపీ, సింగిల్ విండోలు, మార్క్‌ఫెడ్, నాఫెడ్ తదితర సంస్థలు యార్డులలో పంట ఉత్పత్తులకు మద్దతు ధర చెల్లిస్తూ కొనుగోలు చేస్తుంటాయి. సంబందిత సంస్థలు సైతం వ్యవసాయ మార్కెట్ కమిటీలకు సెస్ చెల్లించాల్సి ఉంటుంది. వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో జరుపుతున్న పంట ఉత్పత్తుల క్రయ విక్రయాలపై ఫీజును వసూలు చేస్తూ ఆదాయం సమకూర్చుకుంటుం డడం జరుగుతోంది.

మెట్‌పల్లి పసుపు.. జగిత్యాల మామిడి

జిల్లాలోని మార్కెట్ యార్డులలో వివిధ పంట ఉత్పత్తులు విక్రయానికి వస్తుంటాయి. ఇందులో మెట్‌పల్లి మార్కెట్ యార్డు పసుపుకు పేరెన్నిక కలిగింది. అదేవిధంగా జగిత్యాలలో మామిడి, వెల్గటూరులో పత్తి, ఇబ్రహీం పట్నంలో కందులు, వివిధ మార్కెట్ యార్డులలో వరి ధాన్యం, మొక్కజొన్న తదితర పంట ఉత్పత్తులు విక్రయానికి వస్తుంటాయి. వీటి క్రయ విక్రయాల ద్వారా మార్కెట్ కమిటీలు ఆదాయాన్ని సాధిస్తుంటాయి.

లక్ష్యం అధిగమించాము: ప్రకాశ్, జిల్లా మార్కెటింగ్ అధికారి



జిల్లాలో వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యం అధిగమించి ఆదాయాన్ని సాదించాము. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గానూ నిర్ధేశించిన ఆదాయం కంటే అధికంగా ఆదాయం వచ్చింది. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్లు, పాలకవర్గ సభ్యులు, కార్యదర్శులు, సిబ్బంది, రైతులు, వ్యాపారులు ఇలా సమష్టి కృషి ఫలితంగా తగిన ఆదాయాన్ని పొందుతోంది.

మార్కెట్ కమిటీల వారీగా సాధించిన ఆదాయం ..

జిల్లాలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను అత్యధికంగా జగిత్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ రూ. 3.64 కోట్ల ఆదాయం సాధించగా, అత్యల్పంగా ఇబ్రహీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ రూ. 0.76 కోట్ల ఆదాయాన్ని సాధించాయి. జగిత్యాల మార్కెట్ కమిటీ 4.62 కోట్ల లక్ష్యానికి గానూ రూ. 3.64 కోట్లు వసూళ్ల జరపగా, మెట్‌పల్లి ఏఎంసీ రూ. 2.27 కోట్ల లక్ష్యానికి రూ. 2.28 కోట్లు , కోరుట్ల ఏఎంసీ రూ. 1.98 కోట్ల లక్ష్యానికి రూ. 1.99 కోట్లు, గొల్లపల్లి ఏఎంసీ రూ. 1.94 కోట్ల లక్ష్యానికి రూ. 1.84 కో ట్లు, ధర్మపురి ఏఎంసీ రూ. 2.35 కోట్ల లక్ష్యానికి రూ. 4.88 కోట్లు, మల్యాల ఏఎంసీ రూ. 2.18 కోట్ల లక్ష్యానికి రూ. 4.25 కోటు, కథలాపూర్ ఏఎంసీ రూ. 1.95 కోట్ల లక్ష్యానికి రూ. 1.85 కోట్లు ఆదాయం సాదించాయి. మేడి పల్లి ఏఎంసీ రూ. 1.36 కోట్ల లక్ష్యానికి రూ. 1.78 కోటు, మల్లాపూర్ ఏఎం సీ రూ. 1.49 కోట్ల లక్ష్యానికి రూ. 1.26 కోట్లు, ఇబ్రహీంపట్నం ఏఎంసీ రూ. 91 లక్షలు లక్ష్యానికి రూ. 76 లక్షలు, పెగడపల్లి ఏఎంసీ రూ. 1.89 కోట్ల లక్ష్యానికి రూ. 1.78 కోట్లు, వెల్గటూరు ఏఎంసీ రూ. 1.65 కోట్ల లక్ష్యానికి రూ. 2.24 కోట్లు, రాయికల్ ఏఎంసీ రూ. 1.35 కోట్ల లక్ష్యానికి రూ. 1.12 కోట్లు లక్ష్యాన్ని చేజిక్కించుకున్నాయి. జిల్లాలో కేవలం జగిత్యాల, గొల్లపల్లి, కథలాపూర్, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, పెగడపల్లి, రాయికల్ వ్యవసాయ మార్కెట్ కమిటీలు లక్ష్యానికి దూరంగా ఉన్నాయి.

జగిత్యాల టు తిరుపతి రైలు సౌకర్యానికి చర్యలు

ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 11 : జగిత్యాలకు తిరుపతి రైలు సౌకర్యం కల్పించేలా తన వంతుగా చర్యలు చేపడుతానని ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి హామి ఇచ్చారు. జగిత్యాల పట్టణంలోని 2, 19 వార్డులకు చెందిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు ముస్కు నారాయణ రెడ్డి, బద్దం లత జగన్ మోహన్‌రెడ్డిలతో పాటు బీఆర్ఎస్ నాయకులు ముస్కు ఎల్లారెడ్డి, శ్రీపాల్, సుధాకర్ రావులతో పాటు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శైలేందర్ రెడ్డి గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్సీ కండువాలు కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. అనంతరం దేవిశ్రీ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జీవన్‌రెడ్డి మాట్లాడుతూ రైతు సమస్యల పరిష్కారంలో బీజేపీతో పాటు బీఆర్ఎస్ పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయని మండిపడ్డారు. మూతపడ్డ షుగర్ ఫ్యాక్టరీని తెరిపించేవిధంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుందన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని, రానున్న ఎంపీ ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ అడువాల జ్యోతి ఉన్నారు.

ఆర్య వైశ్యుల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 11 : ఆర్య వైశ్యుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని వర్తక సంఘ భవనంలో గురువారం జగిత్యాల పట్టణ ఆర్య వైశ్యుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్‌రెడ్డికి తమ మద్దతును ప్రకటించారు. టీచర్స్ ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డితో కలిసి జీవన్‌రెడ్డి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసేలా చర్యలు చేపడుతున్నామన్నారు. నూతన ఆర్య వైశ్య కార్పొరేషన్ బలోపేతానికి మరిన్ని అభివృద్ధి నిధులు సమకూర్చేలా చర్యలు తీసుకుంటానన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో బీజేపీ ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోపే ఆరు గ్యారంటీ పథకాల అమలుకు రూపకల్పన చేసిన కాంగ్రెస్ పార్టీని రానున్న ఎంపీ ఎన్నికల్లో 15 సీట్లకు పైగా విజయం సాధించేలా ఓటరు దేవుళ్ల దీవించాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ అడువాల జ్యోతి, మాజీ మున్సిపల్ ఛైర్మన్లు గిరి నాగభూషణం, దేశాయ్, విజయ లక్ష్మి, వర్తక సంఘం అధ్యక్షుడు కమటాల శ్రీనివాస్, నాయకులు మహంకాళి రాజన్న, పుల్లూరి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొత్త మోహన్, ఉన్నారు.

అభివృద్ధిపై అడ్లూరి దృష్టి సారించాలి

పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఈశ్వర్

ధర్మపురి, ఏప్రిల్ 11: ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలని, ప్రజలు గెలిపించింది తన ఆస్తులు లెక్క పెట్టడానికా, లేక ప్రజలకు పని చేయడానికానని సమాధానం చెప్పాలని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ప్రశ్నించారు. ధర్మపురిలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మంజూరైన అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానం తెలిసి పోయిందని, తాగు, సాగు నీరు లేకపోవడం వల్ల ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. ప్రజల అభివృద్ధికి సంబంధించిన విషయాలపై ప్రభుత్వం, ఎమ్మెల్యే దృష్టి సారించి, పనులను పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మూడు రోజుల క్రితం ఎమ్మెల్యే తన గురించి మాట్లాడుతూ తనకు ఇన్ని డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయని అన్నారు. అదే తతనకు ఎన్ని ఆస్తులు ఉన్నాయో అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లెక్క చెప్పాలని అన్నారు. ఎన్నికల అఫిడవిట్‌లో తన ఆస్తుల వివరాలు పొందుపరిచామన్నారు. సమావేశంలో డీసీఎంఎస్ ఛైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ సంగి సత్యమ్మ, వైస్‌ఛైర్మన్ ఇందారపు రామయ్య, ఏఎంసీ మాజీ ఛైర్మన్ అయ్యోరు రాజేష్‌కుమార్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రాజేష్ పాల్గొన్నారు.

ఎగిసిపడిన మంటలు..తప్పిన ప్రమాదం

ధర్మపురి, ఏప్రిల్ 11: ధర్మపురి గోదావరి తీరాన గల చెత్తకు గురువారం మంటలు వ్యాపించాయి. దీంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. గమనించిన స్థానికులు వెంటనే ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించడంతో సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలు ఆర్పివేశారు. మంటలు ఒక్కసారిగా ఎగిసిపడటంతో ఏం ప్రమాదం సంభవించిందో అని జనం ఆందోళన చెందారు. అయితే ఎవరికీ ప్రాణహాని కలగకపోవడతో ఊపిరి పీల్చుకున్నారు.

బాధిత కుటుంబానికి అండగా విప్ అడ్లూరి

వెల్గటూర్, ఏప్రిల్ 11: మండలం లోని జగదేవ్‌పేట గ్రామానికి చెందిన ఓ బాధిత కుటుంబానికి ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అండగా నిలిచారు. జగదేవ్‌పేటకు చెందిన భీమయ్య అనే వ్యక్తి అనారోగ్యంతో ఆసుపత్రిలో మృతి చెందాడు. బిల్లు కట్టలేని పరిస్థితిలో ఉన్న కుటుంబ పరిస్థితిని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న విప్ అడ్లూరి ఎల్‌వోసీ ద్వారా రూ.2.50 లక్షలు మంజూరు చేసి మృత దేహాన్ని ఆసుపత్రి నుంచి తీసుకవచ్చేలా చేయడంతో బాధిత కుటుంబ సభ్యులు అడ్లూరికి కృతజ్ఞతలు తెలిపారు. అంత్యక్రియల నిమిత్తం తక్షణ సాయంగా రూ.5 వేలు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శైలేందర్‌రెడ్డి ద్వారా అందజేశారు.

ఆలయ ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్‌కు సన్మానం

ధర్మపురి, ఏప్రిల్ 11: ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ జక్కు రవీందర్‌ను తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు చింత శ్రీనివాస్ గురువారం శాలువా కప్పి సన్మానించారు. రవీందర్ మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ నాయకులకు తన వంతు సహకారం ఉంటుందన్నారు. ఆయన వెంట మల్లాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు శివరాంకిషన్ పాల్గొన్నారు.

రైతులు, ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్

- ఇచ్చిన మాట ప్రకారం పసుపు బోర్డు తెచ్చా
- నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ అర్వింద్

మెట్‌పల్లి, ఏప్రిల్, 11 : ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అమలు చేయడంలో రైతులు, ప్రజలను మోసం చేస్తుందని నిజామాబాద్ ఎంపీ, బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ విమర్శించారు. గురువారం పట్టణంలోని బస్ డిపో చౌరస్తా వద్ద నిర్వహించిన చాయ్‌పే చర్చ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో పసుపు బోర్డు తెస్తానని ఇచ్చిన మాట ప్రకారం తెచ్చానన్నారు. అదే విధంగా జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన తరువాత ముత్యం పేట షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానన్నారు. దేశంలో రైతలను అదుకున్నది, మద్దతు ధర కల్పించేది ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. ఇప్పటకే ఫర్టిలైజర్, యూరియా మీద రూ. 18వేల సబ్సిడి, కిసాన్ సమ్మాన్ నిధి కింద ప్రతి ఎకరానికి రూ. 6 వేలను రైతులకు అందజేస్తామన్నారు. పసుపును ఇతర దేశాలకు ఎగుమతి చేయడం వల్లే రోజురోజుకు ధర పెరుగుతుందని, దీంతో పసుపు రైతులు సుఖసంతోషాలతో ఉంటున్నరన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రైతులకు ఇస్తానని చెప్పిన రూ. 2లక్షల రుణ మాఫీ, రూ. 500బోనస్, మహిళలకు గృహజ్యోతి, కల్యాణలక్ష్మిలో భాగంగా తులం బంగారం, డబుల్ ఇండ్ల స్కీమ్‌లు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. తెలంగాణలో ప్రజలకు న్యాయం జరగాలంటే బీజేపీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. మరో సారి కేంద్రంలో బీజేపీ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల కోసం మరిన్ని సంక్షేమ పథకాలను తీసుకొస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు మొరంపెల్లి సత్యనారాయణ, పట్టణాధ్యక్షుడు బోడ్ల రమేష్, చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్, కోసగంటి మహేష్‌చారి, మీనా, మర్రి పోచయ్య, నవీన్, కలిగోట శ్రీకాంత్, భాను మూర్తి, రఘు, శేఖర్, విజయ్, గంగాధర్, ముత్తయ్యరెడ్డి, శ్రీనివాస్, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా ఈద్-ఉల్-ఫితర్



జగిత్యాలలో ప్రార్థనలు చేస్తున్న ముస్లిం పెద్దలు, చిన్నారులు

- ఈద్గాల వద్ద ప్రార్థనలు
- వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీలు, మున్సిపల్ ఛైర్ పర్సన్

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 11 : రంజాన్ పండుగను ముస్లింలు జిల్లా అంతటా గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈద్గాలు, మసీదులు ప్రత్యేక ప్రార్థనలు, ప్రసంగాలతో హోరెత్తాయి. వేలాది మంది ముస్లింలు భక్తి శ్రద్ధలతో అల్లాను ప్రార్థించారు. ఆయా ఈద్గాలు, మసీదుల వద్ద ముస్లిం మత పెద్దలు అందరిచే నమాజ్‌తో పాటు రంజాన్ ప్రాశస్త్యాన్ని వివ రించారు. ప్రవచనంలో పలువురు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి బీద సాదల కు ఆర్థిక, వస్తు రూపేణా సహాయపడాలన్నారు. అదే రంజాన్ పండుగ పర మార్థం అని దాన ధర్మాల ద్వారా పుణ్యాన్ని సంపాదించుకోవాలని సూచించారు. అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకుని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జిల్లా కేంద్రంలోని మంచినీళ్ల బావి సమీపంలో ఉన్న ఈద్గా వద్ద మౌలానా ముస్తాక్ అహ్మద్ ప్రార్థనలు చేయించి రంజాన్ ప్రాముఖ్యత గురించి వివరించారు. చారిత్రక ఖిల్లాలో సయ్యద్ అబ్రార్ ప్రార్థనలు నిర్వహించారు.

రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి అన్నారు. రంజాన్ వేడుకల్లో టీచర్స్ ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డితో కలిసి పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్సీ వెంట కాంగ్రెస్ నాయకులు గిరి నాగభూషణం, బండ శంకర్, గాజుల రాజేందర్, కల్లెపెల్లి దుర్గయ్య ఉన్నారు.

- మైనార్టీల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయంగా పని చేస్తుందని మున్సిపల్ ఛైర్ పర్సన్ అడువాల జ్యోతి అన్నారు. గురువారం జరిగిన రంజాన్ వేడుకల్లో ఈద్గా, ఖిల్లాలో శుభాకాంక్షలు తెలియజేశారు.

ధర్మపురి: ధర్మపురి మండల కేంద్రంలో రంజాన్ పండుగ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముస్లింలచే మత పెద్దలు ప్రార్థనలు చేయించారు. ఈద్గా వద్ద పరస్పరం పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో రంజాన్ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు హాఫీజ్ అహ్మద్, హాఫీజ్ ఇల్యాస్, పట్టణ ముస్లిం మైనార్టీ కమిటీ అధ్యక్షుడు ఎస్‌కే జైనోద్దీన్, మాజీ అధ్యక్షులు ఒకే అమ్జద్, సయ్యద్ యూనస్, జిల్లా వక్ఫ్ బోర్డు సభ్యులు సయ్యద్ ఆసిఫ్, యుఏటీ మాజీ డైరెక్టర్ అన్వర్‌ఖాన్, పట్టణ మాజీ అధ్యక్షులు ఎండీ జహంగీర్ పాల్గొన్నారు.

- రంజాన్ పండుగ పురస్కరించుకుని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పలువురు ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నేతలు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ రఫియొద్దీన్ నివాసంలో ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు లక్ష్మణ్, పట్టణ యూత్ అధ్యక్షులు తిరుపతి ఉన్నారు.



ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

కోరుట్ల : కోరుట్ల పట్టణంలో రంజాన్ వేడుకలు ముస్లింలు ఘనంగా నిర్వహించుకున్నారు. రంజాన్ మాసం చివరి రోజున పట్టణంలోని ఈద్గా వద్ద సమాశమై సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం మత పెద్దలు పండగ పర్వదినం గురించి వివరించారు. ముస్లింలకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ అన్నం లావణ్య-అనిల్‌లతో పాటు పలు వార్డులకు చెందిన ప్రజాప్రతినిదులు శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, సీనియర్ నాయకుడు కృష్ణారావు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ గడ్డమీది పవన్‌లతో పాటు కాంగ్రెస్ నాయకులు ముస్లింలకు కలిసి పండగ శుభాకాం క్షలు తెలిపారు.



ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న జువ్వాడి నర్సింగ రావు



కోరుట్లలో ముస్లింలతో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్



ధర్మపురిలో ముస్లింలు, చిన్నారులతో విప్ అడ్లూరి

ఉపాధ్యాయుడి సస్పెన్షన్‌ను ఉపసంహరించుకోవాలి

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 11: పదో తరగతి స్పాట్ వాల్యుయేషన్‌లో స్పెషలిస్టుగా విధులు నిర్వహిస్తున్న రాగంపేట చంద్రశేఖర్ అనే ఉపాధ్యా యుడి సస్పెన్షన్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మాడుగుల రాములు డిమాండ్ చేశారు. గురువారం మహాత్మా జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాడుగుల రాములు మాట్లాడుతూ సెయింట్ జాన్స్ స్కూల్‌లో నిర్వహిస్తున్న పదోతరగతి మూల్యాంకనం విధుల్లో భాగంగా బుధవారం స్పెషల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న రాగంపేట చంద్రశేఖర్‌ను స్పాట్ విధులు, సర్వీసు నుంచి సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తు న్నామని, దీన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ఫోన్‌లో మాట్లాడు తున్నాడనే కారణంతో అక్రమంగా అన్యాయంగా సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని, ఇలాంటి చిన్న కారణంతో సస్పెండ్ చేస్తే చివరకు ఒక్కరు కూడా స్పాట్ అయ్యే వరకు మిగులరని అన్నారు. చిన్న తప్పులకు పెద్ద శిక్ష వేయడం సరికాదని, కనీసం సంజాయిషీ కూడా కోరకుండా చర్యలు తీసుకోవడమేమిటని ప్రశ్నిం చారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు పోరెడ్డి దామోదర్‌రెడ్డి, రాగంపేట చంద్రశేఖరావు, జిల్లా ఉపాధ్య క్షులు ఎన్.బాలయ్య, జానకి, వి.బాల య్య, కార్యదర్శి ఎన్.శ్రీనివాస్, కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అశ్వ వాహనంపై స్వామివారల విహారం



అశ్వ వాహనంపై విహరిస్తున్న స్వామి వారు

వేములవాడ, ఏప్రిల్ 11: శ్రీరామ నవరాత్రి ఉత్సవాల సందర్భం గా పార్వతీరాజరాజేశ్వరస్వామి, లక్ష్మీఅనంత పద్మనాభ స్వామివార లు గురువారం అశ్వవాహనంపై విహరించారు. వేములవాడ రాజరాజేశ్వరస్వామివారి దేవస్థానంలో కొనసాగుతున్న శ్రీరామ నవరాత్రి ఉత్సవాల మూడోరోజు ఉదయం ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ నేతృత్వంలో అర్చకులు, వేద పండితులు రాజరాజేశ్వర స్వామికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సీతారామచంద్ర స్వామికి ఉపనిషత్ ద్వారాభిషేకం, సాయంత్రం ప్రత్యేక పూజలు చేశారు. పరివార, అనుబంధ దేవతలకు అభిషేక ములు నిర్వహించారు. రాత్రి అందంగా అలంకరించిన అశ్వవాహ నంపై పట్టణ వీధుల మీదుగా స్వామివారలను ఊరేగించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



బుచ్చిరాంరెడ్డి(ఫైల్)

గంగాధర/చందుర్తి, ఏప్రిల్ 11: గంగాధర మండలం కురిక్యాల వద్ద ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందినట్లు ఎస్సై కిరణ్‌రెడ్డి తెలిపారు. ఎస్సై తెలి పిన వివరాల ప్రకారం గురువారం రాజన్నసిరి సిల్ల జిల్లా చందుర్తి మండలం మర్రిగడ్డకు చెందిన నాయిని బుచ్చిరాంరెడ్డి (40) జీవనోపాధి కోసం కొత్తపల్లిలో ఉంటు న్నాడు. ద్విచక్రవాహనం(టీఎస్ 7ఈఎల్6 90 7)పై గురువారం ఉదయం స్వగ్రామ మైన మర్రిగడ్డ గ్రామానికి వచ్చి నర్సింగా పూర్ గ్రామంలో ఉంటున్న కూతరు దగ్గరికి వెళ్లాడు. అ నంతరం కొత్తపల్లికి వెళుతుండగా ఆ సమయంలో కరీంనగర్ నుంచి మధ్యప్రదేశ్‌కు వెళుతున్న ఓ వ్యాను(సీజీ4ఎన్ఎక్స్4779) గంగాధర మండలం కురిక్యాల మూల మలుపు వద్ద బుచ్చిరాంరెడ్డి వాహనాన్ని ఢీ కొట్టిం ది. కిందపడ్డ బుచ్చిరాంరెడ్డి తలకు తీవ్ర గాయమైంది. 108లో కరీం నగర్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. కేసు దర్యా ప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

వందశాతం ఓటింగ్‌కు కార్యకర్తలు కృషి చేయాలి

- ఎంపీ బండి సంజయ్‌కుమార్

భగత్‌నగర్, ఏప్రిల్ 11: కరీంనగర్ పార్లమెంట్‌పరిధిలో వంద శాతం ఓటింగ్‌కు కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ అన్నారు. గురువారం నగరంలోని రంగినేని గార్డెన్స్‌లో పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని అసెంబ్లీ బూత్ అధ్యక్షులు, కో-ఆర్డినేటర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీల్లోని కార్యకర్తలు సైతం బీజేపీకే ఓటేసేందుకు సిద్ధమయ్యారన్నారు. దేశానికి ప్రధానిగా మోదీ పట్ల విశ్వసనీయత ప్రదర్శిస్తున్నారన్నారు. ఏడాది క్రితమే ప్రవేశపెట్టిన సేతుబంధన్ స్కీంలో ఆర్‌ఓబీకి నిధులు తీసుకు వస్తే ఐదేళ్లక్రితం ఎంపీగా తాను ఎలా నిధులు తీసుకువచ్చాడో బీఆర్‌ఎస్ అభ్యర్థి సమాధానం చెప్పాలన్నారు. మంత్రి పదవి రాగానే పొన్నం ప్రభాకర్ మిడిసిపడుతున్నాడన్నారు. కరీంనగర్‌లో బీజేపీ మెజారిటీతో గెలువడం ఖాయమైపోయిందని, బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండో స్థానం కోసం పోటీ పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదతరులు పాల్గొన్నారు. కరీంన గర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు బాస సత్యనారాయణను బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ పరామర్శించారు. ఆయనతో పాటు కటకం లోకేష్ తదితరులు పాల్గొన్నారు.


సాయి ఆలయంలో అఖండ నామ సంకీర్తన



అఖండ నామ సంకీర్తన నిర్వహిస్తున్న భక్తులు

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 11: జిల్లా కేంద్రంలోని కృష్ణా నగర్‌లో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురువారం నిర్వహించిన సాయి అఖండ నామ సంకీర్తన ఓం సాయి శ్రీసాయి జయ జయ సాయి అంటూ భక్తుల నామ స్మరణతో మారుమ్రోగింది. సాయి ఆలయంలో వారం రోజుల పాటు నిర్వహించనున్న సాయి అఖండ నామ సంకీర్తన మొదటి రోజు గురువారం వేద పండితుల పూజ కార్యక్రమంతో ఘనంగా ప్రారంభించారు. సాయి బాబా విగ్రహం ఎదుట ఏర్పాటు చేసిన 1008 కళశాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ సతీష్ కుమార్, నాగుల కిషన్ గౌడ్, మార కైలాసం, రవి చంద్ర, కిషన్, పురుషోత్తంరావు, రాంకిషన్‌రావు, రాజలింగం, తవుటు రాంచంద్రం, తిరుపతి, మారుతి, గుండేటి రాజు ఉన్నారు.

'షట్చక్రం' గ్రంథానికి గంఢ్ర హనుమంతరావు స్మారక పురస్కారం



షట్చక్రం గ్రంథం, లక్ష్మణ చక్రవర్తి

కరీంనగర్ కల్చరల్, ఏప్రిల్ 11: తెలంగాణ విశ్వవిద్యాలయ తెలుగు శాఖ ఆచార్యుడు, విమర్శకుడు డాక్టర్ లక్ష్మణ చక్ర వర్తి రచించిన 'షట్చక్రం' గ్రంథం గండ్ర హనుమంతరావు స్మారక పురస్కారానికి ఎంపిక యింది. ప్రతియేటా రాష్ట్ర స్థాయిలో కవిత్వ యేతర ప్రక్రియలకు అందించే ఈ పురస్కారానికి 'షట్చక్రం' ఎంపికయినట్లు కమిటీ బాధ్యులు ఓ ప్రకటనలో వెల్లడించారు. ఈనెల చివరి వారంలో ఈ పురస్కారం ప్రదానం చేయనున్నారు.

పోచమ్మకు మొక్కులు చెల్లించుకున్న భక్తులు



శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల, ఏప్రిల్ 11: మల్యాల కొత్తపేటలో పోచమ్మకు భక్తులు గురువారం మొక్కులు చెల్లించుకున్నారు. ఇటీవల నూతనంగా నిర్మించిన ముత్యాల పోచమ్మ ఆలయంలో ఎస్సీ కాలనీ వాసులు ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా బోనాల వేడుకలు నిర్వహించగా మహిళలు బోనాలతో గ్రామంలో శోభాయాత్రతో ఆలయానికి వచ్చి పోచమ్మకు బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బోనాల ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ వేడుకలో ఎస్సీ కాలనీ వాసులతో పాటు గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా మైసమ్మ ప్రాణ ప్రతిష్ఠ

- ఆలయంలో కుంకుమ పూజలు చేసిన మహిళలు



ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 11: సిరిసిల్ల పట్టణం బీవైనగర్‌లో బంగారు మైసమ్మతల్లి ఆలయంలో మైసమ్మ తల్లి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి, ఆలయం పునర్ నిర్మాణంలో భాగంగా చేపట్టిన మూడు రోజుల కార్యక్రమాల్లో భాగంగా రెండో రోజు గురువారం వార్డు కౌన్సిలర్ దార్ల కీర్తన సందీప్ ఆధ్వర్యంలో అలయ ఆవరణలో మహాయజ్ఞాన్ని పూజారి రాచర్ల రఘురామశర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వంద మంది మహిళలు కుంకుమ పూజలతో పాటు రుద్రహోమం, మూల మంత్ర హావనం, శయ్యాధివాస, పూజలు చేశారు. కార్యక్రమాల్లో టెక్స్‌టైల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య, మున్సిపల్ కౌన్సిలర్ అన్నారం శ్రీనివాస్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బోద్దుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

దుప్పి మాంసాన్ని విక్రయిస్తున్న ముగ్గురి అరెస్ట్



పోలీసుల అదుపులో ఉన్న నిందితులు

యైటింక్లయిన్‌కాలనీ, ఏప్రిల్ 11: న్యూమారేడు పాకలో దుప్పిని చంపి మాం సాన్ని విక్రయి స్తున్న ముగ్గురు వ్యక్తుల ను గురువారం గోదావరి ఖని టూటౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సమాచారం రావడం తో టూటౌన్ సీఐ బి.రవీందర్, ఎస్‌ఐ సనత్‌కుమార్ అక్కడికి చేరుకొని మాంసం విక్రయిస్తున్న లోకిని మల్లేష్, గంట మోహన్, బండారి సురేందర్ లను పట్టుకుని ఫారెస్ట్ అధికారులకు అప్పగించారు.

కంటైనర్‌లో వచ్చి.. రెక్కీ చేసి.. ఏటీఎం చోరీ



సీసీ టీవీ ఫుటేజీతో నిందితుడి గుర్తింపు

అంతర్రాష్ట్ర దొంగల ముఠా సభ్యుడిని అరెస్టు చేసిన పోలీసులు

వారంతా ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వారు. లారీలపై పని చేస్తూ దొంగతనాలు అలవాటు చేసుకున్నారు. మార్చి 18న ఓ కంటైనర్‌తో హుజూరాబాద్‌కు వచ్చారు. శివారు ప్రాంతంలోని ఓ దాబా వద్ద కంటైనర్‌ను ఉంచి పట్టణంలోకి ప్రవేశించారు. రాత్రి వేళలో ఇళ్ల ఎదుట నిలిపి ఉంచిన ఓ కారును, బైకు దొంగిలించారు. వాటిపై ఎస్‌బీఐ ఏటీఎం వద్దకు వచ్చారు. అక్కడి పరిస్థితులను గమనించి వెళ్లిపోయారు. తెల్లవారుజామున మళ్లీ ఏటీఎం వద్దకు సీసీ కెమెరాపై నల్ల రంగు స్ప్రే చేశారు. అనంతరం గ్యాస్‌కట్టర్‌తో ఏటీఎంను బద్దలు కొట్టి నగదును చోరీ చేసి కారు, బైక్‌పై పారిపోయారు. తుమ్మనపల్లి శివారులో వాహనాలను వదిలి కంటైనర్ వద్దకు నడుచుకుంటూ వచ్చి అక్కడి నుంచి వెళ్లిపోయారు.. ఎటువంటి ఆధారాలు లేకుండా సవాలుగా మారిన ఈ కేసును పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. ఈ ముఠాలోని ఓ సభ్యుడిని అరెస్టు చేశారు.

హుజూరాబాద్, ఏప్రిల్ 11: హుజూరాబాద్ ఎస్‌బీఐ ఏటీఎం చోరీ కేసును పోలీసులు ఛేదించారు. ఈ ఘటనకు పాల్పడిన ముఠాలోని ఓ సభ్యుడిని అరెస్టు చేశారు. ఈ కేసుకు సబంధించిన వివరాలను హుజూరాబాద్ పోలీస్ స్టేషన్లో ఏసీపీ శ్రీనివాస్‌జీ గురువారం వెల్లడించారు. ఈ సందర్భంగా మార్చి 18 హుజూరాబాద్ కోర్టు సమీపంలోని ఎస్‌బీఐ ఏటీఎంను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి 8.64 లక్షల రూపాయలను గుర్తు తెలియని వ్యక్తులు దోచుకెళ్లారన్నారు. బ్యాంకు అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని నిందితులను పట్టుకునేందుకు నాలుగు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ బృందాలు చోరీ జరిగిన రోజు సీసీ టీవీ ఫుటేజీలను పరిశీలించిందని తెలిపారు.

ఆర్‌జే11 జీబీ 7370 అనే కంటైనర్ అనుమానాస్పదంగా కనిపించిందని, ఆ కంటైనర్ పక్కన ముషారఫ్ అనే వ్యక్తిని బృందంలోని సభ్యులు గుర్తించారన్నారు. బుధవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా అదే కంటైనర్ కనిపించిందని, అందులోని వ్యక్తిని గుర్తించి పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా పలు విషయాలు వెలుగులోకి వచ్చాయని ఏసీపీ చెప్పారు. మార్చి 18న హర్యాణాకు చెందిన ముషారఫ్, అతని సోదరుడు సఫత్, ఫరీద్, ఢిల్లీకి చెందిన అఫ్తాబ్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన సాజిద్ ఆర్‌జే11జీబీ7370అనే కంటైనర్ లారీలో హుజూరాబాద్ శివారులోని ఓ దాబాకు వచ్చారన్నారు. అక్కడ లారీని నిలిపి పట్టణంలోకి వచ్చి ఓ కారు, మోటర్ సైకిల్‌ను దొంగతనం చేశారన్నారు. ఆ వాహనాలపై తిరుగుతూ ఎస్‌బీఐ ఏటీఎం వద్ద రెక్కీ నిర్వహించారని తెలిపారు.

అక్కడి నుంచి వెళ్లిపోయి తెల్లవారు జామున ఏటీఎం వద్దకు వచ్చి సీసీ కెమెరాకు నల్ల రంగు స్ప్రే చేశారని చెప్పారు. అనంతరం గ్యాస్ కట్టర్‌తో ఏటీఎంను ధ్వంసం చేసి 8.64 లక్షల రూపాయలు దోచుకొని తుమ్మనపల్లి శివారులో వాహనాలను వదిలిపెట్టి కంటైనర్ లారీలో పారిపోయారన్నారు. బుధవారం వాహన తనిఖీల్లో ముషారఫ్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా అతడు వివరాలన్నీ వెల్లడించాడన్నారు. ముషారఫ్ వద్ద నుంచి 60 వేల రూపాయలు, కంటైనర్ లారీని స్వాధీనం చేసుకున్నామన్నారు. పరారీలో ఉన్న మిగితా నిందితులను త్వరలో పట్టుకుంటామని తెలిపారు. సమావేశంలో టౌన్ సీఐ బొల్లం రమేష్, ఎస్‌ఐ సాంబయ్య, హెడ్‌కానిస్టేబుల్ రాజేశ్వర్‌రావు, నెల్లి మోహన్, అవినాష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



హుజూరాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతున్న ఏసీపీ శ్రీనివాస్‌జీ

నేతన్నలకు ఉపాధి కల్పించాలి

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 11: సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమల సంక్షోభాన్ని నివారిం చేందుకు నేతన్నలకు ఉపాధిని కల్పించేందుకు ప్రభుత్వ ఆర్డర్‌లను ఇప్పిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీచ్చారని, త్వరగా ప్రభుత్వ ఆర్డర్‌లను అందించి నేతన్నలను ఆదుకోవాలని జేఏసీ నాయకులు కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు బుధ వారం సాయంత్రం హైదరాబాద్‌లోని సచివాలయంలో చేనేత జౌళి శాఖ కార్యాలయంలో సిరిసిల్లకు చెందిన జేఏసీ నాయకులతోపాటు వ్యాపారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రలల్లో నెలకొన్న సమస్యలతోపాటు బతుకమ్మ చీరలు, యారన్ సబ్సిడీ, విద్యుత్ సబ్సిడీతోపాటు వివిధ సమస్యలపై డైరెక్టర్ అలుగు వర్షిణికి వినతి పత్రాన్ని అందించామని జేఏసీ నాయకులు తెలిపారు. అనంతరం కరీంనగర్‌లో ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి డైరెక్టర్ అలుగు వర్షిణికు చెప్పిన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరగా సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశామని వివరించారు. కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్‌లు మూషం రమేష్, పంతం రవి, సభ్యులు కూరపాటి రమేష్, మండల సత్యం, మంచె శ్రీనివాస్, తాటిపాముల దామోదర్, గోలి వెంకటరమణ, సిరిసిల్ల రవీందర్, సిరిమల్లె సత్యం, కుమ్మరికుంట కిషన్, వేముల దామోదర్, పిస్క మధు, కోడం రమణ, అశోక్, గౌడరాజు, గోనే పర్శరా ములు, ఏనుగుల ఎల్లయ్య, బండారి అశోక్, నక్క దేవదాస్, గుండు రమేష్, గోవిందు రవి తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన జేఏసీ నాయకులు

మూడు ప్రైవేటు ఆస్పత్రుల ప్రసూతి గదులు సీజ్



వైద్యుడికి నోటీస్ ఇస్తున్న డీఎంహెచ్‌వో

సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 11: రా జన్న సిరిసిల్ల జిల్లాలోని మూడు ప్రైవేటు ఆస్పత్రుల ప్రసూతి గదులను(లేబర్ రూంలు)గురు వారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వెద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుమన్ మోహన్‌రావు మాట్లాడారు. 202 3-24లో జిల్లాలో 100 శాతం ప్రసవాలు సిజేరియన్ ద్వారా మాత్రమే నిర్వహించారన్నారు. సిరిసిల్ల పట్టణంలోని సరయు ఆస్పత్రి, వేములవాడలోని అమృత నర్సింగ్ హోమ్, వాసుదేవ ఆ స్పత్రుల్లో వంద శాతం ప్రసవాలు సిజేరియన్ ద్వారా చేశారని, కలెక్టర్ ఆదేశాల మేరకు మూడు ఆస్పత్రుల్లోని ప్రసూతి గదులు సీజ్ చేశామని తెలిపారు. ఆస్పత్రుల వైద్యులకు, నిర్వాహకులను నోటీసులు అందజేశామన్నారు. ప్రభుత్వం నుంచి తదుపరి ఆదేశాలు వచ్చే వరకు మూడు ఆస్పత్రుల్లో ప్రసవాలు నిర్వహించడానికి వీలులేదని తెలిపారు. నిబంధనలు పాటించాలని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా వెద్య ఆరోగ్యశాఖ ఉప వైద్యాధికారులు శ్రీరాములు పాల్గొన్నారు.



ఆస్పత్రి ప్రసూతి గదిని సీజ్ చేస్తున్న అధికారులు

పరిహారం ఇచ్చిన తరువాతే భవనాలను నిర్మించాలి

- పనులను అడ్డుకున్న రైతులు



రైతులతో మాట్లాడుతున్న టౌన్ సీఐ రఘుపతి

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 11: పరిహారం ఇచ్చిన తర్వాతనే మెడికల్ కళాశాల అదనపు భవనాలను నిర్మించాలని రైతులు డిమాండ్ చేశారు. సిరిసిల్ల అర్బన్ పరిధిలోని పెద్దూర్‌లో చేపట్టిన మెడికల్ కళాశాల అదనపు భవనాల నిర్మాణ పనులను రైతులు బుధవారం అడ్డుకున్నారు. గురువారం ఉదయం తిరిగి పనులు ప్రారంభించగా రైతులు, వారి కుటుంబ సభ్యులు సుమారు వంద మంది పనులను అడ్డుకున్నారు. ఈ విషయాన్ని కాంట్రాక్టర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో టౌన్‌సీఐ రఘుపతితో పాటు నలుగురు ఎస్‌ఐలు సిబ్బందితో కలిసి ఆ ప్రాంతానికి చేరుకోని ఆందోళన చేస్తున్న రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం తమ భూములను తీసుకొని ఇబ్బందులకు గురిచేస్తోందని, కాంట్రాక్టర్ తమపై ఇష్టానుసారంగా మాట్లాడడంతోపాటు దాడులకు పాల్పడుతున్నాండని రైతులు సీఐకు వివరించారు. దీంతో సీఐ రఘుపతి మాట్లాడుతూ రెవెన్యూ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. దాడులు చేసుకుంటే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సోమవారం ఆర్డీవో కార్యాలయానికి వస్తే చర్చించి సమస్య పరిష్కారం అయ్యేలా చూద్దామని చెప్పడంతో రైతులు శాంతించి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు భూక్యరెడ్డినాయక్, లింగంపల్లి సత్యనారాయణ, పెద్దూర్ సింగిల్ విండో డైరెక్టర్ సలేంద్రీ బాలరాజుయాదవ్, సింగిల్ విండో మాజీ చైర్మన్ ఉలిసె తిరుపతి, చెన్నమనేని కమలాకర్‌రావు, అకునూరి బాలరాజు, అశోక్, రాజశేఖర్, ఎనగందుల ప్రేమల, లింగంపల్లి దేవరాజం, గొడుగు మల్లేశం, గొడుగు ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

ఆరు గ్యారెంటీలపై శ్వేతపత్రం విడుదల చేయాలి

- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ

భగత్‌నగర్, ఏప్రిల్ 11: కాంగ్రెస్ పార్టీకి దమ్ముంటే ఆరు గ్యారెంటీలపై శ్వేతపత్రం విడుదల చేయాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిరుద్రమ అన్నారు. గురువారం నగరంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కొండగట్టు అంజన్న మొక్కులు తీర్చుకోవడానికి వెళ్లి అసత్య వ్యాఖ్యలు చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎంపీ అభ్యర్థికరువయ్యాడని, ఫ్రస్టేషన్‌లో ఉండి అలా మాట్లాడుతున్నారన్నారు. బండి సంజయ్ చేసిన అభివృద్ధిపై పుస్తకం ముద్రించి ఇంటింటికీ పంపిణీ చేశారన్నారు. ఎంపీ నియోజకవర్గ పరిధిలో 12 వేల కోట్ల రూపాయల అభివృద్ధి చేశారన్నారు. ఆ పుస్తకాన్ని మంత్రికి పోస్టులో పంపిస్తామని చదువుకోవాలని హితవు పలికారు. బీఆర్‌ఎస్ పార్టీ, కేసీఆర్, కేటీఆర్, కవితపై ఎందుకు మాట్లాడడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు, అభివృద్ధి పనులపై దృష్టి పెడితే మంచిదన్నారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుగ్గిళ్లపు రమేష్, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, మీడియా కన్వీనర్ కటకం లోకేష్, జిల్లా అధికార ప్రతినిధులు బొంత లకళ్యాణ్‌చంద్ర, ఎడమ సత్యనారాయణరెడ్డి, జానపట్ల స్వామి, రాగి సత్యనారాయణ, బండ రమణారెడ్డి, మామిడి రమేష్, అవదుర్తి శ్రీనివాస్, పోరెడ్డి శ్రీధర్ పాల్గొన్నారు.



పార్లమెంట్ అభివృద్ధిపై ముద్రించిన పుస్తకాన్ని చూపిస్తున్న రాణి రుద్రమ

తండ్రి మృతితో మనస్తాపం.. కుమారుడి ఆత్మహత్య



విశ్వతేజ మృతదేహం

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 11: మండలం లోని అయిలా పూర్ గ్రామానికి చెందిన మారంపల్లి విశ్వతేజ (22) అనే యువకుడు తన తండ్రి మృతికి మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం విశ్వతేజ తండ్రి గంగధర్ రెండు నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. అప్పటి నుంచి విశ్వతేజ మనస్థాపానికి గురై తరచు బాధపడేవాడు. బుధవారం రాత్రి ఇంట్లో అందరు నిద్రిస్తున్న సమయంలో తన బెడ్‌రూంలో ఉరేసకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విశ్వతేజ తల్లి చిన్న లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ కిరణ్ కుమార్ తెలిపారు.

హోరాహోరీగా ఎడ్లబండ్ల పోటీలు



విజేతకు బహుమతి ప్రదానం చేస్తున్న దాత నిశాంత్‌రెడ్డి

గొల్లపల్లి, ఏప్రిల్ 11: గొల్లపల్లి మండలం చిల్వకోడూర్‌లోని శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర ముగింపు ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన ఎడ్లబండ్ల పోటీలు గురువారం హోరా..హోరీగా సాగాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 19 ఎడ్లబండ్లు పోటీల్లో పాల్గొనగా ఆద్యంతం ఉత్కంఠభరితంగా జరిగాయి. పోటీలను ఆలయ చైర్మన్ తిరుపతి గౌడ్, వైస్ చైర్మన్ కోమురయ్య జెండా ఊపి ప్రారంభించారు. పోటీలను తిలకించేందుకు చుట్టు పక్కల గ్రామాల నుంచి జనం తండోపతండాలుగా తరలివచ్చారు. పోటిల్లో ప్రథమ విజేతగా ఎండపల్లి మండలం జగదేవ్ పేట గ్రామానికి చెందిన బచ్చల శివకృష్ణ ఎడ్లబండి నిలవగా, దాత గొల్లపల్లి తాజా మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి-దీప్తి దంపతులు అందించిన 2.5 గ్రాముల బంగారం గెలుచుకున్నారు. ద్వితీయ, తృతీయ బహుమతులుగా 100, 50 గ్రాముల వెండిని దాతలు బంగిమరం శంకరయ్య జ్ఞాపకార్థం బంగిమరం లలిత-శివకుమార్, బంగిమరం సంతోషిణి-శివప్రసాద్, కోట వెంకన్న జ్ఞాపకార్థం కోట సుజాత-అశోక్ దంపతులు అందించిన గొల్లపల్లి మండలం తిర్మలాపూర్ (పీడీ) గ్రామానికి చెందిన షేక్ బాషామీయా, ఎండపెల్లి మండలం గుల్లకోట గ్రామానికి చెందిన మెట్‌పల్లి అజయ్ ఇద్దరు సమానంగా పంచుకున్నారు. అనంతరం విజేతలకు దాతలు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమీటీ చైర్మన్ దాసరి తిరుపతి గౌడ్, వైస్ చైర్మన్ సింగారపు కోమురయ్య, తాజామాజీ ప్రజా ప్రతినిధులు చిర్ర గంగాధర్, రేవెళ్ల సత్యానారాయణ గౌడ్, నాయకులు పురంశెట్టి వెంకటేశం, శివకుమార్, వేణు, రాజయ్య, మహేష్, విక్రమ్‌రెడ్డి పాల్గొన్నారు.



ఎడ్లబండ్ల పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

కాంగ్రెస్ హయాంలోనే కరీంనగర్ అభివృద్ధి

టీపీసీసీ సభ్యుడు మహిపాల్‌రెడ్డి

కొడిమ్యాల, ఏప్రిల్ 11 : కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని టీపీసీసీ సభ్యుడు గోగూరి మహిపాల్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కొండగట్టు అంజన్న దర్శనం చేసుకొని ఎన్నికల ప్రచారం ప్రారంభించిన నేపథ్యంలో బుధవారం మండల కేంద్రంలో బీజేపీ నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్‌ను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. పొన్నం ప్రభాకర్‌పై బీజేపీ, నాయకులు చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ఐదేళ్లుగా ఎంపీగా ఉన్న బండి సంజయ్ కొడిమ్యాల మండల అభివృద్ధికి తెచ్చిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నారాయణగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెజిడెంట్ జీవన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు మల్లేశం, కాంగ్రెస్ నాయకులు చంద్రమొహన్‌రెడ్డి, స్వామి ఉన్నారు.

కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై బీజేపీ పోరాటం

● బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి

కథలాపూర్, ఏప్రిల్ 11 : కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపల్లి గోపాల్‌రెడ్డి ఆరోపించారు. గురువారం మండలం లోని సిరికొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతులకు రైతు భరోసా కింద రు. 15వేలు, క్వింటాల్ ధాన్యాన్ని రు. 500 బోనస్, ప్రతీ రైతు కూలీకి ఏడాదికి రు. 12 వేలు, ప్రతీ పేద మహిళకు రు. 2500 ఖాతాలో జమచేస్తామని ఇచ్చిన హామి ఏమైందని ప్రశ్నించారు. పింఛన్ ప్రతీ నెలా రు. 4 వేల చొప్పున ఇస్తామని చెప్పిన హామిని మరిచిపోయారన్నారు. సూరమ్మ చెరువు పనులను అధికారంలోకి రాగానే ప్రారంభిస్తామని చెప్పి నేటికీ ఆ ప్రక్రియను పట్టించుకోవడం లేదన్నారు. నరేంద్రమోదీ ప్రభుత్వం రు 1300 వరి మద్దతు ధరను రు. 2200లకు పెంచిందని అదేవిధంగా డీఏపీ ఎరువు లకు సంబంధించి ముడి సరుకుల ధరలు పెరిగినప్పటికీ పూర్తి సబ్సిడీ భరిస్తుందన్నారు. ఈ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్‌లో బండి సంజయ్ మరోసారి విజయకేతనం ఎగురవేయబోతున్నారన్నారు. మండల అధ్యక్షుడు కంటె సత్యనారాయణ, రాచమడుగు వెంకటేశ్వర్‌రావు, భూమేశ్ ఉన్నారు.

బండి సంజయ్‌పై ఆరోపణలు సరికాదు

మల్యాల, ఏప్రిల్ 11: ఎంపీ బండి సంజయ్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన ఆరోపణలు సరికాదని మండల బీజేపీ నాయకులు పేర్కొన్నారు. బుధవారం కొండగట్టులో పర్యటించిన మంత్రి అబద్దాలు మాట్లాడారని ఎంపీ సంజయ్ గత ప్రభుత్వంపై రైతులు, నిరుద్యోగులు తదితర వాటిపై అనేక ఉద్యమాలు చేసిన సంఘటనలనూ మరచిపోవడం విడ్డూరంగా ఉందన్నారు. సంజయ్‌ను విమర్శించే ముందు ఎన్నికలకు మందు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులు నెరెళ్ల శ్రావణ్‌రెడ్డి, గాజుల మల్లేశం, వెంకటస్వామి యాదవ్, పిల్లి రాజశేఖర్, కట్కం లత, కొక్కెర శ్రీనివాస్, సామ మహిపాల్‌రెడ్డి, గవాస్కర్, ఆనందం, మధు పాల్గొన్నారు.

అ'పూర్వ' కలయిక



కథలాపూర్‌లో సమావేశమైన పూర్వ విద్యార్థులు

కథలాపూర్, ఏప్రిల్ 11 : మండల కేంద్రంలోని ఎస్సార్ఆర్ ఫంక్షన్ హాల్‌లో గురువారం 2000 - 2001 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు 23 ఏళ్ల తర్వాత ఒకే చోట కలుసుకుని అలనాటి తీపి గుర్తులను పంచుకున్నారు. బాల్యం నాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకుని అనంతరం సామూహిక భోజనాలు చేశారు. చదువుతోపాటు నడవడిక, సంస్కారం నేర్పిన గురువులకు పాదాభివందనం చేశారు.

కరాటేతో ఆత్మస్థైర్యం

మల్యాల, ఏప్రిల్ 11: కరాటేతో ఆత్మసైర్యం పెంపొందుతుండడంతో పాటు క్రమశిక్షణ అలవార్చుకోవచ్చునని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ఛైర్మన్ నరేందర్‌రెడ్డి అన్నారు. కరాటేలో శిక్షణ పొందిన మల్యాల క్రాస్ రోడ్డు వద్ద గల ఆల్ఫోర్స్ స్కూల్ విద్యార్థులకు ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో గురువారం కలర్ బెల్ట్ అప్‌గ్రేడింగ్ టెస్ట్, సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ కరాటేతో విపత్కర పరిస్థి తులను ఎదుర్కొనే అవకాశం లభిస్తుందని, కరాటే సర్టిఫికెట్స్‌తో స్పోర్ట్స్ కోటాలో రిజర్వేషన్‌లతో ఉన్నత ఉద్యోగాలు సాధించవచ్చునని అన్నారు. పథకాలు సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కరాటే అసోషియోషన్ ఛైర్మన్, డిప్యూటి గ్రాండ్ మాస్టర్ వసంత్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు, కోచ్ మర్రిపల్లి శ్రీనివాస్‌తో పాటు స్కూల్ ప్రిన్సిపాల్, అద్యాపకులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్ : విద్యార్థులు కరాటేను నేర్చుకోవడంతో వారిలో నైపుణ్యం కలగడమే కాకుండా ఆత్మరక్షణకు తెంతో ఉపయోగం కలుగుతుం దని మాస్టర్ రేండ్ల రమేష్ అన్నారు. మండలంలోని బండలింగాపూర్ గ్రామంలోని కరా టే శిక్షకులు నవీన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన పోటీలను నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన ప్రథమ స్థాణంలో నిలిచన మహితకు బంగారు పథకం, ద్వితీయ స్థానంలో శ్రీహర్షినికి వెండి పథకం, తృతీయ స్థానంలో మనితెజ్‌కు కాంస్య పథకాలు, హస్వంత్, అక్షయ, రోషన్‌లకు కరాటే మాస్టర్లు నవీన్, పొన్నం గంగయ్యలతో కలిసి పథకాలు, ప్రశంసా పత్రాలు, అవార్డులు అందజేశారు. నాయకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోరుట్ల సమావేశానికి కార్యకర్తలు హాజరు కావాలి

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు

మెట్‌పల్లి, ఏప్రిల్, 11 : కోరుట్ల పట్టణంలో నిర్వహించే సమావేశానికి కార్యకర్తలు హాజరు కావాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. గురువారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలోని బీఎస్ గార్డెన్‌లో శుక్రవారం నిర్వహించే సమావేశానికి ప్రతి ఒక్కరు హాజరుకావా లన్నారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హాజరు కానున్న రని, ప్రతి ఒక్క కార్యకర్త హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తుమ్మనపెల్లి రాంప్రసాద్, పూదరి రాము, షేక్ మహ్మద్, రాజేశ్వర్, ఆడెపు రమణ, పుల్లూరి వెంకటేష్, మహేందర్‌గౌడ్, పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

కొడిమ్యాల, ఏప్రిల్ 11 : కొడిమ్యాల గ్రామ శివారులోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం చొప్పదండి ఎమ్మెల్యే డా.. మేడిపల్లి సత్యం పరిశీలించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు సమస్యలు లేకుండా చూస్తానన్నారు. పంపు హౌజ్ వద్ద భూమిని చదును చేయించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే వెంట పీసీసీ సభ్యుడు మహిపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గ యూత్ నాయకులు ముత్యం శంకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణగౌడ్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెజిడెంట్ జీవన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగభూషన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, చంద్రమొహన్‌రెడ్డి, మల్లేశం, అయిలయ్య, రాజమల్లు, ఉన్నారు.

రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ఎమ్మెల్సీ పూజలు

రాయికల్, ఏప్రిల్ 11: మండలంలోని అల్లీపూర్ గ్రామంలో గల రేణుకా ఎల్లమ్మ ఆలయంలో గురువారం ఎమ్మెల్సీ, నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి టి.జీవన్‌రెడ్డి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు జీవన్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు.

దేశ సమగ్రత గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదు

గొల్లపల్లి, ఏప్రిల్ 11 : కాంగ్రెస్ పార్టీకి జాతీయ వాదం, దేశ సమగ్రత గూర్చి మాట్లాడే నైతిక హక్కు లేదని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మరిపల్లి సత్యం, ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కస్తూరి సత్యం విమర్శించారు. గురువారం గొల్లపల్లి మండల కేంద్రంలో బీజేపీ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కట్ట మహేష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి బీజేపీ పార్టీ పై, నరేంద్ర మోదీ పాలన పై చేసిన విమర్శలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. జీవన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించారు.

జ్యోతిబా పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేశ్



జగిత్యాలలో పూలే చిత్రపటం వద్ద జడ్పీ చైర్‌పర్సన్ వసంత నివాళి..నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్, నేతలు

జగిత్యాల, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): భారత దేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానికం కోసం పోరాడిన మహాత్మ జ్యోతిబా పూలే ఆశయాలను ఆచరణ నందు ఉంచాలని జడ్పీ ఛైర్‌పర్సన్ దావ వసంత సురేశ్ అన్నారు. గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రఘువరన్, జడ్పీ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

●పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో గురువారం జ్యోతిబా పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ బోగ శ్రావణి ప్రవీణ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. బీజేపీ, మహిళా మోర్చ, బీజేవైయం నాయకులు అన్నవేని వేణు, భాగ్యలక్ష్మీ, కళావతి, శ్రీకాంత్, ముత్యంరెడ్డి, కడార్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ధర్మపురి: ధర్మపురి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పూలే జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పులే చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుల వ్యవస్థ నిర్మూలనకు, మహిళల ఉద్దరణ కోసం పూలే ఎనలేని కృషి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చిలుముల లక్ష్మణ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాందేని మిగిలి, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

●ధర్మపురి పట్టణంలోని శివాజీ విగ్రహం వద్ద వీహెచ్‌పీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావ్ పులే జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాల వేసి పలువురు నివాళులర్పించారు. వీహెచ్‌పీ సామాజిక సమరసత కరీంనగర్ ప్రముఖ్ అల్లం దుర్గప్రసాద్, జిల్లా ప్రముఖ్ రాజన్న, ఆనంద్, బుచ్చన్న పాల్గొన్నారు.

మెట్‌పల్లి : జ్యోతిబాపూలే పోరాటాలను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరుట్ల మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. గురువారం జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా పట్టణంలోని జాతీయ రహదారిపైన గల ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జ్యోతిరావుపూలే చిత్రపటానికి బీఎస్పీ రాష్ట్ర ప్ర ధాన కార్యదర్శి పుప్పాల లింబాద్రి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యనిర్వహక అధ్యక్షుడు నల్వ వెంకటేశ్వర్, విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువ్వాడి కృష్ణారావులతో పాటు పలువురు నాయకులు పూ లమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, పలు పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్ : జ్యోతిబా పూలే జయంతి వేడుకలను గురువారం మండలంలోని ఆయా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మండలంలోని బండలింగాపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జ్యోతిబాపూలే, సావిత్రి బాయి పూలే విగ్రహాలను నాయకులు ఆవిష్కరించి నివాళులర్పించారు. వేంపేటలోని అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు మగ్గిడి ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జ్యోతిబా పూలే చిత్రపటానికి నాయకులు పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గన్నేరపు శ్రీనివాస్, గణేష్ పాల్గొన్నారు.

కోరుట్ల : మహాత్మ జ్యోతిబా పూలే ఆశయ సాధనకు కృషి చేయాలని ప్రజాసంఘాల జేఏసీ నాయకులు, సీ. ప్రభాకర్ గంథ్రాలయ కమిటి సభ్యులు అన్నారు. గురువారం పట్టణంలోని సి. ప్రభాకర్ భవనంలో పూలే జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిబా పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళను అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ పేట బాస్కర్, గంథ్రాలయ కమిటి సభ్యులు చెన్న విశ్వనాథం, సుతారి రాములు, దేవయ్య, నర్సయ్య, రాజేంద్రప్రసాద్, పాల్గొన్నారు.

రాయికల్: రాయికల్ పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శ్రావణి పూలే



జ్యోతిబా పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న బీజేపీ నాయకులు

చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ మండల అధ్యక్షుడు అన్నవేణి వేణు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ ముత్యంరెడ్డి పాల్గొన్నారు.

మల్లాపూర్: మల్లాపూర్ మండలంలోని గ్రామాల్లో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలను నాయకులు గురువారం ఘనంగా జరి పారు. విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పెగడపల్లి : మండల కేంద్రంలో గురువారం జ్యోతిబా పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీసీ సంఘాలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొని పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ఒరుగల శ్రీనివాస్, బొమ్మెన స్వామి పాల్గొన్నారు.

కథలాపూర్: సంఘ సంస్కర్త, సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు యాగండ్ల రమేశ్‌గౌడ్, జలంధర్, లక్ష్మీరాజం, శ్రీనివాస్, లింగారావు, మధు, శ్రీనివాస్ ఉన్నారు.

కొడిమ్యాల : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొత్తూరి స్వామి, ఉపాధ్యక్షుడు ప్రసాద్, దళిత సంఘాల నాయకులు, గ్రామ ప్రముఖులు మహేష్, ప్రభుదాస్, ఆనందం, గంగయ్య, రమేష్ ఉన్నారు.

గొల్లపల్లి : జ్యోతిబా పూలే అడుగుజడల్లో నడవాలని జడ్పీటీసీ గోస్కుల జలేందర్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో పూలే జయంతి వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ ఆవుల సత్తయ్య, ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బోండ్ల నాగరాజు, మండల శాఖ అధ్యక్షులు కోమల్ల జలేందర్, బీఆర్ఎస్ మండల కో-ఆర్డీనేటర్ గంగాధర్ పాల్గొన్నారు.

వెల్గటూర్: బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని ప్రిన్సిపల్ రాజేశం కొనియాడారు. గురువారం మహాత్మ జ్యోతిభాపూలే బాలుర గురుకుల పాఠశాలలో పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. పూలే చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో తూకం ప్రారంభించాలి

● బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్



మల్యాలలోని కొనుగోలు కేంద్రంలో ధాన్యం పరిశీస్తున్న వినోద్‌కుమార్

మల్యాల, ఏప్రిల్ 11: కొనుగోలు కేంద్రాలను పదిహేను రోజుల క్రితం ప్రారంభించి అందులో తూకం చేయకుండా ప్రభుత్వం తత్సారం చేస్తుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని మాజీ ఎంపీ, బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్ అన్నారు. మల్యాల క్రాస్ రోడ్డు వద్ద గల వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, మండల ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన పరిశీలించారు. వినోద్‌కుమార్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు దాన్యం తీసుకువచ్చిన రైతులు పది రోజులకు పైగా మాశ్చర్ వచ్చిన తూకం వేయకపోవడం, మరో వైపు వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ఆందోళన చెందుతున్నారన్నారు. తూకం చేపట్టకపోవడంతో రైతులు దాన్యం విక్రయంకు దళారులను, రైస్ మిల్లులకు అమ్ము కోవాల్సిన దుస్థితి కల్పిస్తున్నారన్నారు. కొనుగోల్లు వెంటనే ప్రారంభించి మద్దుతు ధరలతో పాటు క్వింటాలుకి రూ.500బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట జడ్పీటీసీ సభ్యుడు కొండపల్కుల రామ్మోహన్ రావు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎం.డీ.సుభాన్, నూకపల్లి విండో ఛైర్మన్ బోయినిపల్లి మధుసూ ధన్‌రావు, మాజీ సర్పంచ్ మిట్టపెల్లి సుదర్శన్, అనిల్‌రెడ్డి, శేఖర్, మల్లేశం గౌడ్, ప్రవీణ్, ఎం.డీ.రియాజ్ ఉన్నారు. అనంతరం మల్యాల కొత్తపేటలో నూతనంగా నిర్మించిన ముత్యాల పోచమ్మ ఆలయాన్ని సందర్శించారు.

నేడు కథలాపూర్‌లో ఎంపీ పర్యటన

కథలాపూర్, ఏప్రిల్ 11 : ఈ నెల 12న కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్ పర్యటిస్తా రని బీజేపీ నాయకులు గోపాల్‌రెడ్డి, కంటె సత్యనారాయణ, రాచమడుగు వెంకటేశ్వర్‌రావు తెలిపారు. పోతారంలో పలువురు బీజేపీలో చేరనున్నారని అదేవిధంగా పలు పురి కుటుంబాలను పరామర్శిస్తారన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గొల్లపల్లి, ఏప్రిల్ 11 : మండల కేంద్రంలోని శ్రీరామ్ విద్యా మందిర్‌లో 1999-2000 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు గురువారం 25 సంవత్సరాల అనంతరం అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పాఠశాలలోని మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. తమకు విద్య నేర్పిన గురువులను పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. తోటి బాల్య మిత్రుడు రామ్మోహన్ అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలుసుకుని రూ. 10 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఉపాధ్యాయులు కృష్ణారావు, శ్రీనివాస్, రవీందర్, ప్రభాకర్, చందు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు



ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు



ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న కొప్పుల ఈశ్వర్



రాయికల్‌లో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

మెట్‌పల్లి, ఏప్రిల్, 11 : రంజాన్ వేడుకలను ముస్లింలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. వెంకట్రావుపేట ఈద్గాతో పాటు మసీదులకు వెళ్లి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కోరుట్ల మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ముస్లింలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్ : మండలంలోని ఆయా గ్రామాలలో గురువారం ముస్లింలు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని అయిలాపూర్ గ్రామంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

●హిందు ముస్లిం సోదరులు సోదరాభావంతో మెలుగాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అన్నారు. గురువారం పట్టణంలోని ఈద్గాతో పాటు వివిధ మసీదుల వద్ద ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్, మాదాపూర్ మాజీ సర్పంచ్ మండల అధ్యక్షుడు రాజేష్ కౌన్సిరల్ లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

●రంజాన్ వేడుకలలో భాగంగా పట్టణంలోని మసీదులు, ఈద్గాల వద్ద ముస్లింలకు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మెన్ శీలం వేణుగోపాల్, కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, గుండోజీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కథలాపూర్: ముస్లింల పవిత్ర రంజాన్ పండగ వేడుకలు గురువారం మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా జరిగాయి. పలు గ్రామాల్లోని దర్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

కొడిమ్యాల: మండల కేంద్రంతో పాటుగా వివిధ గ్రామాల్లో గురువారం ముస్లింలు రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మసీదులలో, ఈద్గాల వద్ద ప్రార్థనలు జరుపుకున్నారు.

పెగడపల్లి: మండల కేంద్రంలోని ఈద్గా వద్ద మండల పరిధిలోని ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

రాయికల్: రాయికల్ పట్టణ కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముస్లింలు ఈద్గా, దర్గాలు, మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. మత పెద్దలు పండుగ విశిష్ఠతను తెలియజేశారు. ఒకరినొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

మల్యాల: మండలంలో గురువారం రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. మల్యాల, రామన్నపేటతో పాటు పలు గ్రామాల్లో ముస్లింలు మసీద్‌లలో, ఈద్గాల వద్ద సామూహికంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనం



ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

తరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

మెట్‌పల్లి రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో రంజాన్ వేడుకలను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లోని ఈద్గా, మసీద్‌ల వద్దకు ఉదయం నుంచి ముస్లిం సోదరులు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

మల్లాపూర్: మండలంలోని పలు గ్రామాల్లో మసీద్‌ల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఒకరినొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

గొల్లపల్లి : మండలంలో పవిత్ర రంజాన్ పండగ వేడుకలను ముస్లింలు గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. చిల్వాకోడూర్, తిర్మలాపూర్ (పీడీ) గ్రామాలతో పాటు గొల్లపల్లి మండల కేంద్రంలోని ఈద్గాల్లో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. చిల్వాకోడూర్‌లో జరిగిన రంజాన్ వేడుకల్లో పెద్దపల్లి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొన్నారు. శుభాకాంక్షలు తెలిపి ప్రార్థనలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో మద్దతు తెలిపాలని ముస్లిమ్‌లను కోరారు.

వెల్గటూర్: మండలం లోని వివిధ గ్రామాలలో ముస్లింలు ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) పర్వదినాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని శాఖాపూర్, జగదేవ్‌పేట, అంబారిపేట, పాతగూడూర్ గ్రామాల ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరినొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌లు ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్ రియాజ్, ఇమామ్, మౌజాన్, సదర్, ముస్లిం మత పెద్దలు సలీం, రఫీ, అనీఫ్, అలీ, అబ్దుల్లా, రహీం, అబ్బాస్, హఫీజ్, హైదర్, నసీర్ పాల్గొన్నారు.

జగిత్యాలరూరల్: జగిత్యాల అర్బన్, రూరల్ మండలాల్లోని అన్ని గ్రామాల్లో గ్రామాల్లో గురువారం రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముస్లీం సోదరులు ఈద్గా, దర్గాలు, మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ముస్లిం మత పెద్దలు పండుగ విశిష్ఠతను తెలియజేశారు. ఒకరినొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

బుగ్గారం: మండలంలోని పలు గ్రామాలలో గురువారం రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈద్గా వద్ద ముస్లింలు నమాజ్ చేసి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ వేడుకల్లో మండల కో ఆప్షన్ సభ్యులు రహమన్, యాశ్వంతరావుపేట గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు సమీద్, మున్వర్, అక్బర్ షరిప్ పాల్గొన్నారు.